रजिस्ट्री सं डी २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग I
Part XVI Section I
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं ३ | नई दिल्ली | बुधवार | १४ अगष्ट, १९९१ | २३ स्रवन, १९१३ शका | खंड ६ |
| No. 3 | New Delhi | Wednesday | 14th August 1991 | 23 Sravan 1913 saka | Vol. 6 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | బుధవారము | 14 అగస్టు 1991 | 23 శ్రావణ, 1913 శక | సంపుటము 6 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 17th April, 1990/27 Chaitra 1912 Saka

The Translations in Telugu of the following, namely :-

(1) The Telegraph Wires (unlawful possession) Act, 1950 (Act 74 of 1950), (2) The Indian Easements Act, 1882 (Act 5 of 1882), (3) The Consumer Protection Act, 1986 (Act 68 of 1986) and (4) The Limitation Act, 1963 (Act 36

of 1963) are hereby published under the authority of the president and shall be deemed to be the authoritative Text thereof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central laws) Act, 1973 (Act 50 of 1973

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 17 ఏప్రియల్, 1990/27 చైత్ర 1912 శక :

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) ది టెలిగ్రాఫ్ వైర్స్ (అన్ లాఫుల్ పొజెషన్) యాక్టు, 1950 (1950 లోని 74వ చట్టము), (2) ది ఇండియన్ ఈజ్‌మెంట్స్ యాక్టు, 1882 (1882 లోని 5వ చట్టము), (3) ది కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్టు 1986 (1986 లోని 68వ చట్టము) మరియు (4) ది లిమిటెషన్ యాక్టు, 1963 (1963 లోని 36వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము లోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠము లైనట్లు భావించవలెను.

B

# వినియోగదారుల రక్షణ చట్టము, 1986.

(1986 లోని 68వ చట్టము.)

(24 డిసెంబరు, 1986)

వినియోగదారుల హితములను మరింతగా రక్షించుటకును, అందుకై వినియోగదారుల పరిషత్తులను, వినియోగదారుల వివాదముల పరిష్కారమునకై ఇతర ప్రాధికార వ్యవస్థలను స్థాపించుటకును, అందుకు సంబంధించిన విషయముల కొరకు నిబంధనలు చేయుటకును అయిన చట్టము.

భారత గణరాజ్యముయొక్క ముప్పది ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము 1.

## ప్రారంభిక.

1. (1) ఈ చట్టమును వినియోగదారుల రక్షణ చట్టము, 1986 అని పేర్కొన వచ్చును.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారతదేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును; వేర్వేరు రాజ్యముల కొరకును, ఈ చట్టముయొక్క వేర్వేరు నిబంధనల కొరకును వేర్వేరు తేదీలను నియతము చేయవచ్చును.

(4) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా వేరు విధముగా అభివ్యక్తముగా నిబంధించిననే తప్ప, ఈ చట్టము అన్ని సరుకులకును, సేవలకును వర్తించును.

2. (1) ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఏ) "సముచిత ప్రయోగశాల" అనగా, కేంద్ర ప్రభుత్వము గుర్తించిన ప్రయోగశాల లేక వ్యవస్థ అని అర్థము. ఈ పదబంధ పరిధియందు ఏవేని సరుకులలో ఏదైనా లోపము ఉన్నదా అనుదానిని నిర్ధారణ చేయు దృష్టితో అట్టి సరుకుల విశ్లేషణ లేక పరీక్షణ జరుపుటకై తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా లేక శాసనము క్రింద స్థాపించబడినదై కేంద్ర ప్రభుత్వముచే గాని రాజ్య ప్రభుత్వముచే గాని నిర్వహింపబడుచున్న, డబ్బు సమకూర్చబడుచున్న లేక సహాయము పొందబడుచున్న ఏదేని ప్రయోగశాల లేక వ్యవస్థ చేరియుండును;

(బీ) "ఫిర్యాదీ" అనగా ఫిర్యాదు చేయునట్టి-

(i) వినియోగదారు; లేక

(ii) కంపెనీల చట్టము, 1956 క్రింద గాని, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రిందగాని, రిజిస్టరైన ఏదేని స్వచ్ఛంద వినియోగదారుల అసోసియేషను; లేక

(iii) కేంద్ర ప్రభుత్వము, లేక ఏదేని రాజ్య ప్రభుత్వము-

అని అర్థము.

(సి) "ఫిర్యాదు" అనగా ఎవరేని ఫిర్యాదీ ఈ చట్టము ద్వారా గాని, ఈ చట్టము క్రిందగాని నిబంధించబడిన ఏదేని పరిహారము పొందు దృష్టితో-

(i) ఎవరేని వ్యాపారి అవలంబించిన ఏదేని అనుచితమైన వ్యాపార పద్ధతి వలన ఫిర్యాదీకి నష్టము లేక చెరుపు కలిగినదని;

(ii) ఫిర్యాదులో పేర్కొనిన సరుకులలో ఒకటి లేక అంతకెక్కువ లోపములు ఉన్నవని;

(iii) ఫిర్యాదులో పేర్కొనిన సేవలలో ఏదేని లోటు ఉన్నదని;

(iv) ఫిర్యాదులో పేర్కొనిన సరుకులకు, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారాగాని, శాసనము క్రిందగాని నియతము చేయబడిన, లేక సరుకులపైగాని లేదా అట్టి సరుకులను కలిగియున్న ఏదేని ప్యాకేజిపై గాని వేయబడిన ధరకంటె ఎక్కువ ధర వ్యాపారి తీసికొన్నాడని-

వ్రాతమూలముగా తెలియజేయుట అని అర్థము.

(డి) "వినియోగదారు" అనగా-

(i) ప్రతిఫలము చెల్లించిగాని, చెల్లించుటకు వాగ్దానము చేసిగాని, భాగత: చెల్లించి, భాగత: చెల్లించుటకు వాగ్దానము చేసిగాని, చెల్లింపును వాయిదా వేసిన ఏదేని పద్ధతి క్రింద గాని, ఏవేని సరుకులను కొనుగోలు చేయు ఎవరేని వ్యక్తి అని అర్థము; ఈ పదపరిధియందు, అట్టి సరుకులను ప్రతిఫలము చెల్లించి లేక చెల్లించుటకు వాగ్దానముచేసి లేక భాగత: చెల్లించి, భాగత: చెల్లించుటకు వాగ్దానము చేసి, లేక చెల్లింపును వాయిదావేసిన ఏదేని పద్ధతి క్రింద కొనుగోలుచేయు వ్యక్తి ఆమోదముతో అట్టి సరుకులను ఉపయోగించిన ఎవరేని అట్టి సరుకుల ఉపయోగదారు చేరియుండును. కాని అట్టి సరుకులను తిరిగి విక్రయించుటకు, లేదా ఏదేని వాణిజ్యము నిమిత్తము పొందు వ్యక్తి చేరి యుండడు; లేక

(ii) ప్రతిఫలము చెల్లించిగాని, చెల్లించుటకు వాగ్దానముచేసిగాని, భాగత: చెల్లించి, భాగత: చెల్లించుటకు వాగ్దానము చేసిగాని, చెల్లింపును వాయిదా వేసిన ఏదేని పద్ధతిక్రింద గాని ఏవేని సేవలను కిరాయికి కుదుర్చుకొను ఎవరేని వ్యక్తి అని అర్థము; ఈ పదపరిధియందు అట్టి సేవలను ప్రతిఫలము చెల్లించి, లేక చెల్లించుటకు వాగ్దానము చేసి, లేక భాగత: చెల్లించి, భాగత: చెల్లించుటకు వాగ్దానము చేసి, లేక చెల్లింపును వాయిదా వేసిన ఏదేని పద్ధతి క్రింద అట్టి సేవలను కిరాయికి కుదుర్చుకొను వ్యక్తి ఆమోదముతో అట్టి సేవలను పొందిన ఎవరేని ఇతర లాభానుభోక్త చేరియుండును.

(ఈ) "వినియోగదారు వివాదము" అనగా ఫిర్యాదుకు గురియైన వ్యక్తి ఫిర్యాదులో తెలియజేయబడినవి కాదనినయెడల లేక వివాదమునకు దిగినయెడల ఏర్పడిన వివాదము అని అర్థము.

(ఎఫ్) "లోపము" అనగా ఏవేని సరుకులకు సంబంధించి, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా గాని, శాసనము క్రింద గాని ఉండవలసినట్టి లేక ఉన్నవని వ్యాపారి ఏ రీతిగానైనను తెలిపినట్టి నాణ్యత, పరిమాణము, శక్తి, స్వచ్ఛత లేక ప్రామాణికతలో ఎటువంటిదైనను ఏదేని దోషము, వెలితి, కొరవ అని అర్థము;

(జి) "లోటు" అనగా ఏదేని సేవకు సంబంధించి, దాని నిర్వర్తన విషయములో, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా గాని, శాసనము క్రింద గాని ఉండవలసినట్టి, లేక కాంట్రాక్టును అనుసరించిగాని, అన్యథా గాని నిర్వర్తింతునని ఎవరేని వ్యక్తి బాధ్యత వహించినట్లు ఉండవలసినట్టి నాణ్యత, స్వభావము మరియు రీతిలో ఏదేని దోషము, వెలితి, కొరవ, లేక కొదవ అని అర్థము;

(హెచ్) "జిల్లా పీఠము" (జిల్లా ఫోరమ్) అనగా, 9వ పరిచ్ఛేదపు ఖండము (ఏ) క్రింద స్థాపించిన వినియోగదారు వివాదముల నివృత్తి పీఠము అని అర్థము;

(ఐ) 'సరుకులు' అనగా సరుకుల విక్రయ చట్టము, 1930 లోని నిర్వచనము ప్రకారము సరుకులు అని అర్థము; 1930 లోని 3వ చట్టము.

(జే) 'వినిర్మాత' అనగా,-

(i) ఏవేని సరుకులను లేక వాటి భాగములను తయారుచేయు, లేక వినిర్మాణము చేయు వ్యక్తి; లేక

(ii) ఏ సరుకులను గాని తయారుచేయక, లేక వినిర్మాణము చేయక, ఇతరులు తయారు చేసిన లేక వినిర్మాణము చేసిన సరుకుల భాగములను కూర్పుచేసి అంతిమ ఉత్పత్తులను తానే వినిర్మాణము చేసిన సరుకులుగా చెప్పుకొను వ్యక్తి; లేక

(iii) ఎవరేని ఇతర వినిర్మాత తయారుచేసిన లేక వినిర్మాణము చేసిన ఏవేని సరుకులపై తన చిహ్నమునే వేసి, లేక వేయించి అట్టి సరుకులను తానే తయారుచేసిన లేక వినిర్మాణము చేసిన సరుకులుగా చెప్పుకొను వ్యక్తి-

అని అర్థము;

<u>విశదీకరణము</u>:- ఎవరేని వినిర్మాత ఏవేని సరుకులను లేక వాటిలో భాగమును, తాను నిర్వహించుచున్నట్టి ఏదేని శాఖా కార్యాలయమునకు పంపినయెడల అట్లు పంపబడిన భాగములు అట్టి శాఖా కార్యాలయములో కూర్పుచేయబడి, అట్టి శాఖా కార్యాలయము నుండి విక్రయింపబడినప్పటికినీ, లేక పంపిణీ చేయబడినప్పటికినీ, అట్టి శాఖా కార్యాలయమును వినిర్మాతగా భావించరాదు.

(కే) 'జాతీయ కమీషను' అనగా, 9వ పరిచ్ఛేదపు ఖండము (సీ) క్రింద స్థాపించిన జాతీయ వినియోగదారు వివాదముల నివృత్తి కమీషను అని అర్థము;

(ఎల్) 'అధిసూచన' అనగా, రాజపత్రములో ప్రచురించిన అధిసూచన అని అర్థము;

(ఎమ్) 'వ్యక్తి' అను పదపరిధియందు-

(i) రిజిస్టరయినదైనను, కానిదైనను ఫర్మ;

(ii) హిందూ అవిభక్త కుటుంబము;

(iii) సహకార సంఘము;

(iv) సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 క్రింద రిజిస్టరయినదైనను, కానిదైనను, వ్యక్తుల ప్రతియొక ఇతర అసోసియేషను- 1860 లోని 21వ చట్టము.

చేరియుండును;

(ఎన్) 'విహిత' అనగా, ఈ చట్టము క్రింద రాజ్యప్రభుత్వము లేదా సందర్భానుసారముగ కేంద్ర ప్రభుత్వము చేసిన నియమముల ద్వారా విహితపరచిన, అని అర్థము;

(ఓ) 'సేవ' అనగా, సంభావ్య ఉపయోగదారులకు లభ్యము చేయబడిన ఏ రకపుదైనను సేవ అని అర్థము, ఈ పదపరిధియందు బ్యాంకింగు, డబ్బును సమకూర్చుట, భీమా, రవాణా, ప్రసంస్కరణ (ప్రాసెసింగు), విద్యుచ్ఛక్తి, లేక ఇతర శక్తి సరఫరా, భోజన వసతి, లేక నివాస వసతి, లేక ఈ రెండునూ, వినోదము మనోరంజనము, లేక ఏదేని వార్తను, లేక ఇతర సమాచారమును సమకూర్చుట -

వేటికి సంబంధించిన సౌకర్యములను ఏర్పాటు చేయుట చేరియుండును; కాని నిశ్శుల్కముగా లేక వ్యక్తిగత సేవా కాంట్రాక్టు క్రింద ఏదేని సేవచేయుట చేరి యుండదు;

(పీ) 'రాజ్య కమీషను' అనగా రాజ్యములో 9వ పరిచ్ఛేదపు ఖండము (బీ) క్రింద స్థాపించిన వినియోగదారు వివాదముల నివృత్తి కమీషను అని అర్థము;

(క్యూ) ఏవేని సరుకులకు సంబంధించి 'వ్యాపారి' అనగా, ఏవేని సరుకులను విక్రయించు లేదా విక్రయించుటకొరకు పంపిణీచేయు వ్యక్తి అని అర్థము, ఈ పదపరిధియందు ఆ సరుకుల వినిర్మాత కూడ చేరియుండును మరియు అట్టి సరుకులను ప్యాకేజీ రూపములో విక్రయించిన లేదా పంపిణీ చేసిన యెడల వాటిని ప్యాకు చేయు వ్యక్తికూడ చేరియుండును;

1969 లోని 54వ చట్టము. (ఆర్) 'అనుచిత వ్యాపార పద్ధతి' అను పదబంధమునకు, గుత్తాధిపత్యములు, అవరోధక వ్యాపార పద్ధతుల చట్టము, 1969 లోని 36-ఏ పరిచ్ఛేదములో గల అర్థమే యుండును. కాని ఈ పదబంధ పరిధియందు ఆ చట్టములోని అధ్యాయము-3 యొక్క భాగము 'ఏ' వర్తించు వ్యాపార కార్యకలాపము యొక్క సొంతదారు లేదా అట్టి సొంతదారు తరఫున లేదా అట్టి సొంతదారు మేలుకొరకు వ్యవహరించు ఎవరేని వ్యక్తి అవలంబించిన అనుచిత వ్యాపార పద్ధతి చేరియుండదు.

(2) ఈ చట్టము వర్తించు ఏ ప్రాంతములోనైనను అమలులో లేని ఏదేని ఇతర చట్టమును గూర్చిగాని, అందలి నిబంధనను గూర్చిగాని, ఈ చట్టములో చేసిన ఏదేని నిర్దేశము, అట్టి ప్రాంతములో అమలునందున్న తత్సమానమైన చట్టమును గూర్చిగాని, అందలి నిబంధనను గూర్చిగాని చేసిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

ఈ చట్టము ఏదేని ఇతర శాసనమునకు భంగము కలిగించ కుండుట. 3. ఈ చట్టములోని నిబంధనలు తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనపు నిబంధనలకు భంగము కలిగించునవిగా కాక, వాటికి అదనముగా ఉండును.

## అధ్యాయము 2.

## వినియోగదారుల రక్షణ పరిషత్తులు.

కేంద్ర వినియోగదారుల రక్షణ పరిషత్తు. 4. (1) కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా అందులో నిర్దిష్టపరచు తేదీ లగాయతు (ఇందు ఇటు పిమ్మట కేంద్ర పరిషత్తు అని నిర్దేశింపబడిన) కేంద్ర వినియోగదారుల రక్షణ పరిషత్తు అనబడు పరిషత్తు నొకదానిని స్థాపించవచ్చును.

(2) కేంద్ర పరిషత్తు ఈ క్రింది సభ్యులతో కూడియుండవలెను, వారెవరనగా :-

(ఏ) కేంద్ర ప్రభుత్వములోని ఆహార, పౌర సరఫరాల శాఖకు బాధ్యత వహించు మంత్రి; ఇతడు దీని అధ్యక్షుడుగా వుండవలెను.

(బీ) విహిత పరచబడునట్టి హితములకు ప్రాతినిధ్యము వహించు, విహిత పరచబడునంత మంది ఇతర అధికార, అనధికార సభ్యులు.

కేంద్ర పరిషత్తు సమావేశముల ప్రక్రియ. 5. (1) కేంద్ర పరిషత్తు, ఆవశ్యకమైనప్పుడెల్లనూ సమావేశము కావలెను. అయితే, ప్రతి సంవత్సరము కనీసము మూడింటికి తక్కువ కాకుండా పరిషత్తు సమావేశములు జరగవలెను.

(2) కేంద్ర పరిషత్తు, దాని అధ్యక్షుడు సబబని తలచునట్టి సమయముననూ, అట్టి స్థలములోనూ సమావేశము కావలెను; దాని కార్యకలాప నిర్వహణమును గూర్చి విహితపరచబడునట్టి ప్రక్రియను పాటించవలెను.

6. కేంద్ర పరిషత్తు ఉద్దేశములలో వినియోగదారులకుగల ఈ క్రింద తెలిపిన హక్కులను పెంపొందించుట, రక్షించుట చేరియుండును,– కేంద్ర పరిషత్తు ఉద్దేశములు.

(ఏ) ప్రాణమునకు, ఆస్తికి సంకటకరమగు సరుకులు విక్రయింపబడకుండ రక్షణ కల్పించుటకు హక్కు;

(బీ) అనుచిత వ్యాపార పద్ధతుల నుండి వినియోగదారుకు రక్షణను కల్పించుటకుగాను, సరుకుల నాణ్యత, పరిమాణము, శక్తి, స్వచ్ఛత, ప్రామాణికత, ధర – వీటిని గురించి తెలియజేయబడుటకు హక్కు;

(సీ) సాధ్యపడినపుడెల్లను, వివిధ రకములైన సరుకులు పోటీ ధరలకు లభించే హామీ పొందుటకు హక్కు;

(డీ) విన్నవించుకొనుటకును, వినియోగదారుల హితములను గురించి సముచిత [illegible]ములలో తగురీతిగా పర్యాలోచించబడునని హామీపొందుటకును హక్కు;

(ఈ) అనుచిత వ్యాపార పద్ధతులు అవలంబించబడకుండా లేక వినియోగదారులు అన్యాయముగా దోపిడీకి గురిచేయబడకుండా ఉండునట్లు నివృత్తి కోరుటకు హక్కు; మరియు

(ఎఫ్) వినియోగదారుల హక్కులను గూర్చి తెలియజేయబడుటకు హక్కు.

7. (1) రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచు తేదీ లగాయతు (ఇందు ఇటు పిమ్మట రాజ్య పరిషత్తు అని నిర్దేశించబడిన) .... విషయమున వినియోగదారుల రక్షణ పరిషత్తు అనబడు పరిషత్తు నొకదానిని స్థాపించవచ్చును. రాజ్య వినియోగదారుల రక్షణ పరిషత్తులు.

(2) రాజ్య ప్రభుత్వము ఆయా సమయములందు అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునంతమంది సభ్యులతో రాజ్య పరిషత్తు కూడియుండవలెను.

8. 6వ పరిచ్ఛేదపు (ఏ) నుండి (ఎఫ్) వరకు గల ఖండములలో వినియోగదారుల హక్కులుగా పేర్కొనిన వాటిని రాజ్యమునందు పెంపొందించుట, రక్షించుట ప్రతియొక రాజ్య పరిషత్తు ఉద్దేశములైయుండవలెను. రాజ్య పరిషత్తు ఉద్దేశములు.

## అధ్యాయము 3.

## వినియోగదారు వివాదముల నివృత్తి సంస్థలు.

9. ఈ చట్టము నిమిత్తము, ఈ క్రింది సంస్థలను స్థాపించవలెను. అవేవనగా:– వినియోగదారు వివాదముల నివృత్తి సంస్థల స్థాపన.

(ఏ) రాజ్య ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వ పూర్వామోదముతో ఆ రాజ్యములోని ప్రతి జిల్లాలోనూ అధిసూచన ద్వారా స్థాపించిన "జిల్లా పీఠము" అనబడు వినియోగదారు వివాదముల నివృత్తి పీఠము;

(బీ) రాజ్య ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వ పూర్వామోదముతో ఆ రాజ్యములో అధిసూచన ద్వారా స్థాపించిన 'రాజ్య కమీషను' అనబడు వినియోగదారు వివాదముల నివృత్తి కమీషను;

(సి) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా స్థాపించిన జాతీయ వినియోగదారు వివాదముల నివృత్తి కమీషను.

జిల్లా పీఠము యొక్క సంరచన.

10. (1) ప్రతి జిల్లా పీఠము – ఈ క్రింది వారితో కూడియుండవలెను.

(ఏ) జిల్లా న్యాయాధీశుడుగావున్న, లేదా ఉండియుండిన, లేదా ఉండుటకు అర్హత కలిగియున్న వ్యక్తి – ఇతనిని రాజ్య ప్రభుత్వము, ఈ సంస్థ అధ్యక్షునిగా నామనిర్దేశము చేయవలెను.

(బి) విద్య, వ్యాపార, లేదా వాణిజ్య రంగములో ప్రముఖ వ్యక్తి;

(సి) సంఘ సేవకురాలు ఒకరు.

(2) జిల్లా పీఠములోని ప్రతి సభ్యుడు అయిదు సంవత్సరముల కాలావధి వరకు లేదా తనకు 65 సంవత్సరముల వయసు వచ్చునంతవరకు – వీటిలో ఏది ముందో అంత వరకు, పదవియందు ఉండవలెను; తిరిగి నియమింపబడుటకు అతడు అర్హుడు కాడు:

అయితే, ఒక సభ్యుడు రాజ్య ప్రభుత్వమునకు తన చేవ్రాలుతో లేఖ వ్రాసి, తన పదవికి రాజీనామా చేయవచ్చును, అట్టి రాజీనామా అంగీకరింపబడిన మీదట అతని పదవి ఖాళీయగును; రాజీనామా చేసిన సభ్యుడు ఏ వర్గము క్రిందికి వచ్చునో దానికి సంబంధించి ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన ఏవేని అర్హతలు కలిగియున్న మరొక వ్యక్తిని నియమించుట ద్వారా, ఖాళీ అయిన పదవిని భర్తీచేయవచ్చును.

(3) జిల్లా పీఠము సభ్యులకు చెల్లించదగు జీతము, లేక గౌరవవేతనము, ఇతర భత్యములు మరియు వారికి వర్తించు ఇతర సేవా నిబంధనలు, షరతులు, రాజ్య ప్రభుత్వము విహితపరచునట్టివై యుండును.

జిల్లా పీఠము యొక్క అధికారిత.

11. (1) ఈ చట్టపు ఇతర నిబంధనలకు లోబడి, జిల్లా పీఠమునకు, సరుకుల లేక సేవల విలువ, మరియు క్లెయిము చేసిన ఏదేని నష్టపరిహారము ఒక లక్ష రూపాయల కంటె తక్కువగా వున్నయెడల, ఫిర్యాదులను గ్రహించుటకు అధికారిత ఉండును.

(2) ఫిర్యాదును, ఈ క్రింది నిబంధనల ననుసరించి దాఖలుచేయవలెను:–

(ఏ) ఆ ఫిర్యాదును దాఖలుచేయు సమయములో ఎదిరి పక్షకారు, లేదా ఒకరి కంటె ఎక్కువ మంది ఎదిరి పక్షకారులు ఉన్నయెడల వారిలో ప్రతియొకరు ఏ జిల్లా పీఠము అధికారిత యొక్క స్థానిక హద్దులలో వాస్తవముగను, స్వచ్ఛందముగను, నివసించుచున్నాడో, లేదా వర్తకము సాగించుచున్నాడో, లేదా లాభము పొందుటకై స్వయముగా పనిచేయుచున్నాడో ఆ జిల్లా పీఠములో దాఖలు చేయవలెను; లేక

(బి) ఆ ఫిర్యాదును దాఖలు చేయు సమయములో, ఒకరి కంటె ఎక్కువ మంది ఎదిరి పక్షకారులు ఉన్నయెడల, వారిలో ఎవరైనను ఏ జిల్లా పీఠము అధికారిత యొక్క స్థానిక హద్దులలో వాస్తవముగను స్వచ్ఛందముగను నివసించుచున్నారో, లేదా వర్తకము సాగించుచున్నారో, లేదా లాభము పొందుటకై స్వయముగా పనిచేయుచున్నారో ఆ జిల్లా పీఠములో దాఖలుచేయవలెను: అయితే అట్టి సందర్భములో, ఆ జిల్లా పీఠము నుండి అనుమతి పొందియుండవలెను, లేదా సందర్భానుసారముగా ఆ జిల్లా పీఠము అధికారిత యొక్క స్థానిక హద్దులలో నివసించుచుండని లేదా వర్తకము సాగించుచుండని లేదా లాభముపొందుటకై స్వయముగా పనిచేయుచుండని ఎదిరి పక్షకారులు అట్లు దాఖలు చేయుటకు మౌనాంగీకారము నొసగియుండవలెను; లేక

(సీ) వ్యాజ్య కారణము పూర్ణత: లేక భాగత: ఏ జిల్లా పీఠము అధికారిత యొక్క స్థానిక హద్దులలో ఏర్పడినదో, ఆ జిల్లా పీఠములో దాఖలు చేయవలెను.

12. విక్రయించిన లేదా అందజేసిన ఏవేని సరుకులకు సంబంధించిగాని, సమకూర్చిన ఏదేని సేవకు సంబంధించిగాని, ఫిర్యాదును జిల్లా పీఠములో ఈ క్రింద పేర్కొనినవారు ఫైలు చేయవచ్చును:— ఫిర్యాదు వేయవలసిన రీతి.

(ఏ) అట్టి సరుకులు విక్రయింపబడిన లేదా అందజేయబడిన, లేక అట్టి సేవ సమకూర్చబడిన వినియోగదారు;

(బీ) సరుకులు విక్రయింపబడిన లేదా అందజేయబడిన, లేక సేవ సమకూర్చ బడిన వినియోగదారుగా ఏదేని గుర్తింపు పొందిన వినియోగదారుల అసోసియేషనులో సభ్యుడుగా ఉన్నను, లేకున్నను ఆ అసోసియేషను; లేక

(సీ) కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము.

<u>విశదీకరణము</u>:— ఈ పరిచ్ఛేదము నిమిత్తము "గుర్తింపు పొందిన వినియోగ దారుల అసోసియేషను" అనగా, కంపెనీల చట్టము, 1956 లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద రిజిస్టరయిన ఏదేని స్వచ్ఛంద వినియోగ దారుల అసోసియేషను అని అర్థము. 1956 లోని 1వ చట్టము.

13. (1) జిల్లా పీఠము, ఫిర్యాదు అందినమీదట, ఆ ఫిర్యాదు ఏవేని సరుకు లకు సంబంధించినదైనచో,— ఫిర్యాదు అందిన మీదట ప్రక్రియ.

(ఏ) ఆ ఫిర్యాదులో పేర్కొనినట్టి ఎదిరి పక్షకారుకు ఫిర్యాదు ప్రతి నొకదానిని పంపుచు, ముప్పది దినముల కాలావధి లోపల లేదా ఆ జిల్లా పీఠము మంజూరు చేయునట్టి పదిహేను దినములకు మించని పొడిగింపబడిన కాలావధి లోపల, కేసును గురించి తన కథనమును తెలియజేయవలసినదని అతనిని ఆదేశించవలెను.

(బీ) ఖండము (ఏ) క్రింద తనకు పంపబడిన ఫిర్యాదు అందినమీదట ఎదిరి పక్షకారు అందులో తెలియజేయబడిన వాటిని కాదనిన యెడల లేదా వాటిని గురించి వాదమునకు దిగిన యెడల లేదా జిల్లా పీఠము ఇచ్చిన గడువులోపల తన కేసును విన్నవించుకొనుటకు ఎట్టి చర్యగాని తీసికొనని యెడల లేదా తీసికొనుటలో విఫలుడైన యెడల, జిల్లా పీఠము (సీ) నుండి (జీ) వరకు గల ఖండములలో నిర్దిష్టపరచిన రీతిగా ఆ వినియోగదారు వివాదమును పరిష్కరించుటకు ఉపక్రమించవలెను.

(సీ) సరుకులలో ఏదేని లోపమున్నదని ఫిర్యాదీ తెలియజేసియుండి అట్టి లోపమును ఆ సరుకుల సరియైన విశ్లేషణ, లేక పరీక్షణ చేయకుండ నిర్ధారణ చేయుటకు వీలులేనియెడల, జిల్లా పీఠము సరుకుల మచ్చును ఫిర్యాదీ నుండి పొంది దానిని సీలుచేసి, విహిత రీతిలో దానిని అధిప్రమాణీకరించి అట్లు సీలుచేసిన ఆ మచ్చును సముచిత ప్రయోగశాలకు పంపుచు, ఆ సరుకులయందు ఫిర్యాదులో తెలియజేసిన ఏదైన లోపము ఉన్నదా, లేక ఏదేని ఇతర లోపము ఉన్నదా అను దానిని నిశ్చయించు దృష్టితో ఆవశ్యకమగునట్టి విశ్లేషణ, లేక పరీక్షణ జరిపి, దానిపై తన నిశ్చయములను మచ్చు అందిన దినమునుండి నలుబది అయిదు దినముల కాలావధి లోపలగాని, జిల్లా పీఠము మంజూరు చేయునట్టి పొడిగింపబడిన కాలావధి లోపలగాని జిల్లా పీఠమునకు నివేదించ వలసినదని ఆ ప్రయోగశాలను, ఆదేశించవలెను.

(డీ) ఏవేని సరుకుల మచ్చును ఖండము (సీ) క్రింద సముచితమైన ఏదేని ప్రయోగశాలకు పంపుటకు ముందు జిల్లా పీఠము, ఆ సరుకులకు సంబంధించి

అవశ్యకమైన విశ్లేషణ, లేక పరీక్షణ జరుపుటకై సముచిత ప్రయోగశాలకు చెల్లింపు నిమిత్తము, నిర్దిష్టపరచినట్టి ఫీజును జిల్లా పీఠమునకు జమకట్టవలెనని ఫిర్యాదీని కోరవచ్చును;

(ఈ) ఖండము (డీ) క్రింద తనకు జమకట్టబడిన మొత్తమును, ఖండము (సీ)లో పేర్కొనిన విశ్లేషణ, లేక పరీక్షణ జరుపుటకు వీలు కలిగించుటకుగాను సముచిత ప్రయోగశాలకు జిల్లా పీఠము చెల్లించవలెను; మరియు సముచిత ప్రయోగశాల నుండి నివేదిక అందిన మీదట, జిల్లా పీఠము తాను సముచితమని భావించునట్టి అభిప్రాయమును తెలుపుచు దాని ప్రతినొక దానిని ఎదిరి పక్షకారుకు పంపవలెను;

(ఎఫ్) పక్షకారులలో ఎవరైనను సముచిత ప్రయోగశాల నిశ్చయములు సరిఅయినవి కావని వివాదమునకుదిగినచో, లేక ఆ ప్రయోగశాల అవలంబించిన విశ్లేషణ, లేక పరీక్షణ పద్ధతులు సరియైనవి కావని వివాదమునకు దిగినచో సముచిత ప్రయోగ శాల ఇచ్చిన నివేదిక గురించి తన ఆక్షేపణలను వ్రాతమూలకముగా సమర్పించవలసినదని జిల్లా పీఠము ఎదిరి పక్షకారును లేక ఫిర్యాదీని కోరవలెను;

(జీ) అటు తరువాత, జిల్లా పీఠము, సముచిత ప్రయోగశాల ఇచ్చిన నివేదిక సరియైనదా కాదా అను దానిని గురించియు, నివేదికకు సంబంధించి ఖండము (ఎఫ్) క్రింది ఆక్షేపణను గురించియు కూడ విన్నవించుకొనుటకు ఫిర్యాదీకి, ఎదిరి పక్షకారుకు యుక్తమైన అవకాశమునిచ్చి 14వ పరిచ్ఛేదము క్రింద సముచితమైన ఉత్తరువును జారీచేయవలెను.

(2) జిల్లా పీఠము, 12వ పరిచ్ఛేదము క్రింద తనకు అందిన ఫిర్యాదు, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన ప్రక్రియను అనుసరించుటకు వీలులేని సరుకులకు సంబంధించినదైనచో లేక ఆ ఫిర్యాదు సేవలకు సంబంధించినదైనచో,-

(ఏ) అట్టి ఫిర్యాదు ప్రతినొక దానిని ఎదిరి పక్షకారుకు పంపుచు, ముప్పది దినముల కాలావధి లోపల, లేక జిల్లా పీఠము మంజూరు చేయునట్టి పదునైదు దినములకు మించని పొడిగింపబడిన కాలావధి లోపల కేసును గురించి తన కథనమును తెలియజేయవలసినదని అతనిని ఆదేశించవలెను;

(బీ) ఖండము (ఏ) క్రింద తనకు పంపబడిన ఫిర్యాదు ప్రతి అందినమీదట ఎదిరి పక్షకారు అందులో తెలియజేయబడిన వాటిని కాదనినయెడల లేక వాటి గురించి వివాదమునకు దిగిన యెడల లేక ఆ జిల్లా పీఠము ఇచ్చిన గడువు లోపల తన కేసును విన్నవించుకొనుటకు ఎట్టి చర్యనుగాని తీసికొననియెడల లేదా తీసుకొనుటలో విఫలుడైన యెడల జిల్లా పీఠము,-

(i) ఫిర్యాదులో తెలియజేసిన వాటిని ఎదిరి పక్షకారు కాదనిన యెడల లేక వాటి గురించి వివాదమునకు దిగినయెడల ఫిర్యాదీ మరియు ఎదిరి పక్షకారు దాని దృష్టికి తెచ్చిన సాక్ష్యమునుబట్టి; లేక

(ii) పీఠము ఇచ్చిన గడువు లోపల ఎదిరి పక్షకారు తన కేసును విన్న వించుకొనుటకు ఎట్టి చర్యనుగాని తీసికొననియెడల లేదా తీసుకొనుటలో విఫలుడైన యెడల ఫిర్యాదీ దాని దృష్టికి తెచ్చిన సాక్ష్యమునుబట్టి-

ఆ వినియోగదారు వివాదమును పరిష్కరించుటకు ఉపక్రమించవలెను.

(3) ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)లలో పేర్కొనిన ప్రక్రియను పాటించిన ఏ చర్యలుగాని, సహజసిద్ధ న్యాయసూత్రములు పాటించబడలేదను కారణముపై ఏ న్యాయస్థానములోనూ ప్రశ్నించబడరాదు.

(4) ఈ పరిచ్ఛేదము నిమిత్తము జిల్లా పీఠమునకు ఈ క్రింది విషయములకు సంబంధించి దావాను విచారణ చేయునపుడు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానములో నిహితమై ఉన్న అధికారములే ఉండును. 1908 లోని 5వ చట్టము.

(i) ఎవరేని ప్రతివాదిని లేక సాక్షిని సమను చేసి తప్పనిసరిగా హాజరగునట్లు చేయుట మరియు సాక్షిని ప్రమాణము చేయించి పరీక్ష చేయుట;

(ii) సాక్ష్యముగా దాఖలు చేయదగిన ఏదేని దస్తావేజును లేక ఇతర భౌతిక వస్తువును ప్రకటీకరించుట మరియు దాఖలుచేయుట;

(iii) అఫిడవిట్లపై సాక్ష్యము స్వీకరించుట;

(iv) సంబంధిత విశ్లేషణ, లేక పరీక్షణ నివేదికను సముచిత ప్రయోగశాల నుండి లేక సంబంధితమైన ఏదేని ఇతర మూలము నుండి తెప్పించుట;

(v) ఎవరేని సాక్షిని పరీక్ష చేయుటకు ఏదేని కమీషనును జారీచేయుట;

(vi) విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

(5) జిల్లా పీఠము సమక్షమున ప్రతి చర్యను భారత శిక్షా స్మృతి యొక్క 193 మరియు 228వ పరిచ్ఛేదముల క్రిందికి వచ్చు న్యాయిక చర్యగా భావించవలెను. మరియు జిల్లా పీఠమును క్రిమినలు ప్రక్రియా స్మృతి 1973 యొక్క 195వ పరిచ్ఛేదము మరియు 26వ అధ్యాయముల నిమిత్తము సివిలు న్యాయస్థానముగా భావించవలెను. 1860 లోని 45వ చట్టము. 1974 లోని 2వ చట్టము.

14. (1) 13వ పరిచ్ఛేదము క్రింది చర్య జరిపిన తరువాత, ఫిర్యాదుకు గురియైన సరుకులలో ఫిర్యాదులో నిర్దిష్టపరచిన ఏదేని లోపములు ఉన్నవని లేక సేవల గురించిన ఫిర్యాదులో తెలియజేయబడినవి ఏవైనను రుజువు అయినవని జిల్లా పీఠము అభిప్రాయపడినచో, అది ఎదిరి పక్షకారు ఈ క్రింది వాటిలో దేనిని, లేక వేటిని చేయవలెనో ఆదేశించుచూ ఉత్తరువు చేయవలెను,- జిల్లా పీఠపు నిశ్చయము.

(ఏ) సముచిత ప్రయోగశాల చూపెట్టినట్టి లోపమును అట్టి సరుకులలో నుండి తొలగించుట;

(బీ) ఆ సరుకులకు బదులు ఏ విధమైన లోపము లేని అదే రకపు క్రొత్త సరుకులు ఇచ్చుట;

(సీ) ఫిర్యాదీ చెల్లించిన ధరను, లేక సందర్భానుసారముగా ఛార్జీలను అతనికి వాపసు చేయుట;

(డీ) ఎదిరి పక్షకారుని ఉపేక్ష మూలముగా వినియోగదారుకు కలిగిన ఏదేని నష్టము, లేక హానికై వినియోగదారుకు నష్టపరిహారముగా జిల్లా పీఠము అధినిర్ణయించినట్టి మొత్తమును చెల్లించుట.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద జిల్లా పీఠము చేసిన ప్రతి ఉత్తరువుపైన ఆ పీఠము నందలి సభ్యులందరును సంతకము చేయవలెను; వారిలో ఏదేని అభిప్రాయ భేదము ఉన్నచో, అందలి అధిక సంఖ్యాక సభ్యుల ఉత్తరువు, జిల్లా పీఠపు ఉత్తరువై యుండును.

(3) పైన తెలియజేసిన నిబంధనలకు లోబడి, జిల్లా పీఠము సమావేశముల నిర్వహణ, దాని ఉపవేశనములకు సంబంధించిన ప్రక్రియ, తదితర విషయములు రాజ్య ప్రభుత్వము విహితపరచునట్టివై ఉండును.

అపీలు.

15. జిల్లా పీఠము చేసిన ఉత్తరువు వలన వ్యథితుడైన ఎవరేని వ్యక్తి, విహిత పరచబడునట్టి ప్రరూపములోను, అట్టి రీతిలోను అట్టి ఉత్తరువు తేదీనుండి ముప్పది దినముల కాలావధిలోపల రాజ్య కమీషనుకు అపీలు వేసికొనవచ్చును:

అయితే, సదరు ముప్పది దినముల కాలావధి లోపల అపీలు వేయక పోవుటకు తగిన కారణము ఉన్నదని రాజ్య కమీషను అభిప్రాయపడినలో, ఆ కాలావధి ముగిసిన తరువాత కూడా అట్టి అపీలును గ్రహించవచ్చును.

రాజ్య కమీషను యొక్క సంరచన.

16. (1) ప్రతి రాజ్య కమీషను ఈ క్రింది వారితో కూడి ఉండవలెను -

(ఏ) ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశుడుగా ఉన్న లేక ఉండియుండిన వ్యక్తి - ఇతడు రాజ్య ప్రభుత్వముచే నియమింపబడి అధ్యక్షుడుగా ఉండవలెను.

(బీ) ఇద్దరు ఇతర సభ్యులు - వీరు దక్షత, నీతి నిజాయితీ, ప్రతిష్ఠ కలవారై ఆర్థిక, న్యాయ, వాణిజ్య, లెక్కలు, పరిశ్రమ, ప్రజా వ్యవహారములు, లేక పరిపాలన విషయములలో తగిన పరిజ్ఞానమున్న లేక అనుభవమున్న లేక వాటికి సంబంధించిన సమస్యల పరిష్కారములో సామర్థ్యము కనపరచిన వ్యక్తులై ఉండవలెను, మరియు వీరిలో ఒకరు స్త్రీ అయి ఉండవలెను:

అయితే, ఉన్నత న్యాయస్థానపు ఆసీన న్యాయాధీశుడి నెవరినైనను ఆ ఉన్నత న్యాయస్థానపు ముఖ్య న్యాయమూర్తితో సంప్రదించిన తరువాత తప్ప, ఈ ఉప పరిచ్ఛేదము క్రింద నియమించరాదు.

(2) రాజ్య కమీషను సభ్యులకు చెల్లించదగు జీతము, లేక గౌరవ వేతనము, ఇతర భత్యములు, మరియు వారికి వర్తించు ఇతర సేవా నిబంధనలు, షరతులు (పదావధితో సహా) రాజ్య ప్రభుత్వము విహితపరచునట్టివై ఉండును.

రాజ్య కమీషను యొక్క అధికారిత.

17. ఈ చట్టపు ఇతర నిబంధనలకు లోబడి, రాజ్య కమీషను ఈ క్రింద తెలిపిన వాటి విషయమున అధికారితను కలిగి ఉండును -

(ఏ) (i) సరుకుల లేక సేవల విలువ మరియు క్లెయిముచేసిన ఏదేని నష్ట పరిహారము ఒక లక్ష రూపాయలకు మించి ఉండి అయితే పది లక్షల రూపాయలకు మించని ఫిర్యాదులను గ్రహించుట;

(ii) రాజ్యములో గల ఏదేని జిల్లా పీఠము యొక్క ఉత్తరువులపై అపీళ్లను గ్రహించుట; మరియు

(బీ) రాజ్యము లోని ఏదేని జిల్లా పీఠము, శాసనము ద్వారా దానియందు నిహితము చేయబడని అధికారితను వినియోగించినదని, లేక అట్లు నిహితము చేయబడిన అధికారితను వినియోగించుటకు విఫలమైనదని, లేక తన అధికారితను వినియోగించుటలో శాసనవిరుద్ధముగా లేదా ముఖ్యమైన క్రమరాహిత్యముతో వ్యవహరించినదని, రాజ్య కమీషనుకు తోచినయెడల, అట్టి జిల్లా పీఠము సమక్షములో నడచుచున్న లేక దానిచే నిర్ణయముచేయబడిన ఏదేని వినియోగదారు వివాదమునకు సంబంధించిన రికార్డులను తెప్పించుకొని దానిలో సముచితమైన ఉత్తరువులు చేయుట.

రాజ్య కమీషనుకు వర్తించదగిన ప్రక్రియ.

18. జిల్లా పీఠము ఫిర్యాదులను పరిష్కరము చేయు నిమిత్తము 12వ, 13వ మరియు 14వ పరిచ్ఛేదములలోను, వాటి క్రింద చేసిన నియమములలోను నిర్దిష్ట పరచిన ప్రక్రియ అవశ్యకమగునట్టి మార్పులతో, రాజ్య కమీషను వివాదములను పరిష్కరించుటలో కూడా వర్తింపచేయదగియుండును.

19. 17వ పరిచ్ఛేదపు ఖండము (ఏ) యొక్క ఉపఖండము (i) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగించి రాజ్య కమీషను చేసిన ఉత్తరువు వలన వ్యధితుడైన ఎవరైన వ్యక్తి, అట్టి ఉత్తరువు చేసిన ముప్పది దినముల కాలావధి లోపల ఆ ఉత్తరువుపై జాతీయ కమీషనుకు విహితపరచబడినట్టి ప్రరూపములోను, అట్టి రీతిలోను అపీలు చేసికొనవచ్చును: అపీలు.

అయితే, సదరు ముప్పది దినముల కాలావధి లోపల అపీలు ఫైలు చేయక పోవుటకు తగిన కారణమున్నదని జాతీయ కమీషను అభిప్రాయపడినచో, ఆ కాలావధి ముగిసిన తరువాత కూడా అది అపీలును గ్రహించవచ్చును.

20. (1) జాతీయ కమీషను ఈ క్రింది వారితో కూడి ఉండవలెను,– జాతీయ కమీషను యొక్క సంరచన.

(ఏ) సర్వోన్నత న్యాయస్థానపు న్యాయాధీశుడుగా వున్న, లేక ఉండియుండిన వ్యక్తి – ఇతడు కేంద్ర ప్రభుత్వముచే నియమింపబడి అధ్యక్షుడుగా ఉండవలెను;

(బీ) నలుగురు ఇతర సభ్యులు, – వీరు దక్షత, నీతినిజాయితీ, ప్రతిష్ఠ కలవారై, ఆర్థిక, న్యాయ, వాణిజ్య, లెక్కలు, పరిశ్రమ, ప్రజా వ్యవహారములు, లేక పరిపాలన విషయములలో తగిన పరిజ్ఞానమున్న లేక అనుభవమున్న లేక వాటికి సంబంధించిన సమస్యల పరిష్కారములో సామర్థ్యము కనబరచిన వ్యక్తులై ఉండవలెను, మరియు వీరిలో ఒకరు స్త్రీ అయి ఉండవలెను:

అయితే, సర్వోన్నత న్యాయస్థానపు ఆసీన న్యాయాధీశుడినెవరినైనను, ఆ న్యాయస్థానపు ముఖ్య న్యాయమూర్తితో సంప్రదించిన తరువాత తప్ప, ఈ ఉప పరిచ్ఛేదము క్రింద నియమించరాదు.

(2) జాతీయ కమీషను సభ్యులకు చెల్లించదగు జీతము, లేక గౌరవవేతనము, ఇతర బత్తెములు మరియు వారికి వర్తించు ఇతర సేవా నిబంధనలు, షరతులు (పదావధితో సహా) కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టివై ఉండును.

21. ఈ చట్టపు ఇతర నిబంధనలకు లోబడి, జాతీయ కమీషను ఈ క్రింద తెలిపిన వాటి విషయమున అధికారితను కలిగి ఉండును – జాతీయ కమీషను యొక్క అధికారిత.

(ఏ) (i) సరుకుల లేక సేవల విలువ మరియు క్లెయిముచేసిన ఏదేని నష్ట పరిహారము పది లక్షల రూపాయలకు మించివున్న ఫిర్యాదులను గ్రహించుట;

(ii) ఏదేని రాజ్య కమీషను యొక్క ఉత్తరువులపై అపీళ్లను గ్రహించుట; మరియు

(బీ) రాజ్యములోని ఏదేని రాజ్య కమీషను శాసనము ద్వారా దానియందు నిహితము చేయబడని అధికారితను వినియోగించినదని, లేక అట్లు నిహితము చేయబడిన అధికారితను వినియోగించుటలో విఫలమైనదని, లేక తన అధికారితను వినియోగించుటలో శాసనవిరుద్ధముగా లేదా ముఖ్యమైన క్రమరాహిత్యముతో వ్యవహరించినదని, జాతీయ కమీషనుకు తోచినయెడల, అట్టి రాజ్య కమీషను సమక్షమున నడచుచున్న లేక దానిచే నిర్ణయము ఒసగబడిన ఏదేని వినియోగదారు వివాదమునకు సంబంధించిన రికార్డులను తెప్పించుకొని దానిలో సముచితమైన ఉత్తరువులు చేయుట.

22. తన సమక్షమున ఉన్న ఏవైన ఫిర్యాదులను లేక ఏవైన చర్యలను పరిష్కారము చేయుటలో జాతీయ కమీషనుకు, 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదములు (4) మరియు (5)లలో నిర్దిష్టపరచిన రీతిగ సివిలు న్యాయస్థానమునకు గల అధికారములే ఉండును. మరియు అది కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి ప్రక్రియను అనుసరించవలెను. జాతీయ కమీషనుకు వర్తించదగిన ప్రక్రియ.

అపీలు

23. 21వ పరిచ్ఛేదము, ఖండము (ఏ) యొక్క ఉప-ఖండము (i) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగించి జాతీయ కమీషను చేసిన ఉత్తరువు వలన వ్యధితుడైన ఎవరైన వ్యక్తి, అట్టి ఉత్తరువు తేదీ నుండి ముప్పది దినముల కాలావధి లోపల సర్వోన్నత న్యాయస్థానమునకు అట్టి ఉత్తరువుపై అపీలు చేసికొనవచ్చును.

అయితే, సదరు ముప్పది దినముల కాలావధి లోపల అపీలు ఫైలు చేయక పోవుటకు తగిన కారణమున్నదని, సర్వోన్నత న్యాయస్థానము అభిప్రాయపడినచో, ఆ కాలావధి ముగిసిన తరువాత కూడా అది అపీలును గ్రహించవచ్చును.

ఉత్తరువుల అంతిమత.

24. జిల్లా పీఠము, రాజ్యకమీషను, లేక జాతీయ కమీషను యొక్క ఉత్తరువుపై ఈ చట్టపు నిబంధనల క్రింద అపీలు ఏదియూ చేయబడనిచో, అట్టి ప్రతి యొక ఉత్తరువు అంతిమమై ఉండును.

పీఠము, రాజ్య కమీషను లేక జాతీయ కమీషను చేసిన ఉత్తరువుల అమలు.

25. జిల్లా పీఠము, రాజ్యకమీషను, లేక జాతీయ కమీషను చేసిన ప్రతి యొక ఉత్తరువును, అది ఒక న్యాయస్థానములో నడుచుచున్న దావాలో న్యాయస్థానముచే చేయబడిన డిక్రీ, లేక ఉత్తరువు అయివుండిన ఎట్లో, ఆ రీతిగానే సందర్భానుసారముగ, ఆ జిల్లా పీఠము, రాజ్యకమీషను లేక జాతీయ కమీషను అమలుచేయవచ్చును. దానిని ఆ జిల్లా పీఠము, రాజ్యకమీషను లేక జాతీయ కమీషను అమలుచేయలేని సందర్భములో అట్టి ఉత్తరువును,-

(ఏ) ఏదేని కంపెనీపై చేయబడిన ఉత్తరువు విషయములో, కంపెనీ యొక్క రిజిస్ట్రీకృత కార్యాలయము ఏ న్యాయస్థానపు అధికారిత యొక్క స్థానిక హద్దులలో వున్నదో, లేక

(బి) ఎవరేని ఇతర వ్యక్తిపై చేయబడిన ఉత్తరువు విషయములో, సంబంధిత వ్యక్తి స్వచ్ఛందముగా నివసించుచున్న, లేదా వర్తకము సాగించుచున్న లేదా లాభము పొందుటకై స్వయముగా పనిచేయుచున్న స్థలము, ఏ న్యాయస్థానపు అధికారిత యొక్క స్థానిక హద్దులలో వున్నదో,

ఆ న్యాయస్థానమునకు పంపుట శాసనసమ్మతమైయుండును; అటుపై ఆ ఉత్తరువు అట్లు పంపబడిన న్యాయస్థానము, ఆ ఉత్తరువును, అది అమలుచేయుటకై తనకు పంపబడిన డిక్రీ లేక ఉత్తరువు అయి ఉండిన ఎట్లో అట్లే అమలుచేయవలెను.

నిస్సారమైన, వేసరించుటకైన ఫిర్యాదులను కొట్టివేయుట

26. దాఖలు చేసిన ఫిర్యాదు నిస్సారమైనదని లేక వేసరించుటకైనదని నిశ్చయింపబడినపుడు సందర్భానుసారముగ జిల్లా పీఠము రాజ్యకమీషను, లేక జాతీయ కమీషను ఆ ఫిర్యాదును కొట్టివేయవచ్చును.

శాస్తులు.

27. ఫిర్యాదుకు గురి అయిన వ్యాపారి, లేక వ్యక్తి, సందర్భానుసారముగ జిల్లా పీఠము, రాజ్యకమీషను, లేక జాతీయ కమీషను చేసిన ఏదేని ఉత్తరువును పాటించుటలో విఫలుడైనయెడల లేక పాటించనియెడల అట్టి వ్యాపారి, లేక వ్యక్తి, ఒక మాసమునకు తక్కువకాని, అయితే మూడు సంవత్సరములదాకా ఉండగల కారావాసముతో లేక రెండు వేల రూపాయలకు తక్కువకాని, అయితే పది వేల రూపాయల దాక ఉండగల జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడదగి ఉండును:

అయితే, ఏదేని కేసు పరిస్థితులనుబట్టి ఈ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన కనీస కాలముకంటె తక్కువ కాలపు కారావాస శిక్షను, లేక కనీస మొత్తము కంటె తక్కువ మొత్తపు జుర్మానాను, లేక ఈ రెండింటిని కనీస శిక్షల కంటె తక్కువగా విధించుట అవసరమని సందర్భానుసారముగ జిల్లా పీఠము, రాజ్యకమీషను, లేక జాతీయ కమీషను అభిప్రాయపడినచో, అది అట్లు చేయవచ్చును.

## అధ్యాయము 4.

## వివిధ విషయములు.

*సద్భావముతో తీసుకొన్న చర్యకు రక్షణ.*

28. జిల్లా పీఠము, రాజ్య కమీషను లేక జాతీయ కమీషను యొక్క సభ్యులపై లేక జిల్లా పీఠము, రాజ్య కమీషను లేక జాతీయ కమీషను ఆదేశానుసారము వ్యవహరించు ఎవరేని అధికారిపై లేక వ్యక్తిపై, అది చేసిన ఏదేని ఉత్తరువును అమలుపరచినందుకుగాని, ఈ చట్టము క్రింద లేక ఈ చట్టమునసరించి చేసిన ఏదేని నియమము లేక ఉత్తరువు క్రింద అట్టి సభ్యుడు, అధికారి, లేక వ్యక్తి సద్భావముతో చేసిన లేక చేయనుద్దేశించిన దేని విషయములోగాని ఎట్టి దావాను, అభియోగమును లేక ఇతర శాసనిక చర్యలను తేరాదు.

*చిక్కులను తొలగించుటకు అధికారము.*

29. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, ఆ చిక్కును తొలగించుటకు, ఆవశ్యకమని లేక ఉపయుక్తమని తనకు తోచునట్లుగా ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కానట్టి నిబంధనలను కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో ఉత్తరువు ద్వారా చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైన రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత, అట్టి ఉత్తరువును దేనిని గాని చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతియొక ఉత్తరువును దానిని చేసిన తరువాత వీలైనంత త్వరలో పార్లమెంటు యొక్క ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను.

*నియమములు చేయుటకు అధికారము.*

30. (1) ఈ చట్టము యొక్క 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బీ), 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2), 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క ఖండము (vi), 19వ పరిచ్ఛేదము, 20వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) మరియు 22వ పరిచ్ఛేదములలోని నిబంధనలను నెరవేర్చుటకు, కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3), 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సీ), 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3), 15వ పరిచ్ఛేదము మరియు 16వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లలోని నిబంధనలను నెరవేర్చుటకు రాజ్యప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

*నియమములను పార్లమెంటు సమక్షమున ఉంచుట.*

31. (1) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును, అది చేయబడిన పిమ్మట వీలయినంత త్వరితముగ, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకు మించిన వెను వెంటనే వచ్చు అధివేశనములలోగాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెను వెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగ, ప్రభావ రహితమైయుండును; అయినప్పటికినీ, ఆ నియమము నందలి ఏదేని అట్టి మార్పుగాని, ఆ నియమపు రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించరాదు.

(2) ఈ చట్టము క్రింద రాజ్య ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును, అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగా రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచవలెను.